మరో ప్రజా సంకల్పం

Maro Praja Sankalpam • Main Edition



నిరుపేదలకు స్థలాలు అప్పగించే వరకు పోరాటం

■ మాజీ ఎంపీ మార్గాని భరత్

రాజమహేంద్రవరం: నిరుపేదలకు పంపిణీ చేసిన ఇంటి స్థలాల పట్టాల ప్రకారం 25 వేల కుటుంబాలకు స్థలాలు స్వాధీనం చేసే వరకు వైయస్ఆర్సీపీ పోరాటం కొనసాగిస్తుందని మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ స్పష్టం చేశారు. పట్టాలు నకిలీవని నిరూపిస్తే అంబేద్కర్ విగ్రహం వద్ద క్షమాపణ చెబుతానని, నిరూపించలేకపోతే ఈవీఎం ఎమ్మెల్యే రాజీనామా చేసి రాజకీయాల నుంచి తప్పుకుంటారా అని సవాల్ విసిరారు. కానవరం, కాపవరం, పల్లకడియం, బురుగుపూడి ప్రాంతాల్లో లబ్ధిదారులకు ఇచ్చిన పట్టాల ప్రకారం స్థలాలు అప్పగించాలని డిమాండ్ చేస్తూ వైయస్ఆర్సీపీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద మహాధర్నా నిర్వహించారు. అనంతరం కమిషనర్ను కలిసి వినతిపత్రం సమర్పించారు. నిరుపేదల హక్కులను కాపాడేందుకు పోరాటం కొనసాగిస్తామని, అవసరమైతే లబ్ధిదారులను స్వయంగా స్థలాల వద్దకు తీసుకెళ్తామని భరత్ తెలిపారు.